క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

సంతకవిటి: మండలంలోని మిర్తివలస గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు చేయడంతో పాటు స్వామి వారి కల్యాణోత్సవం కనులపండువగా చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు శేషాచార్యులు, ఆలయ ధర్మకర్త రాము, గోవిందమ్మ, పోతురాజుపేట, మల్లయ్యపేట, రామారాయపురం, అప్పలఅగ్రహారం, మంతిన, చింతలపేట, షాలీపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

తెర్లాం: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి సూచించారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పుస్తకాలు ఏ విధంగా చదవాలి, ఏయే పుస్తకాలు చదవడం ద్వారా మంచి విజ్ఞానం వస్తుందన్న విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి పాఠ్యపుస్తకాలతో పాటు, ఇతిహాసాలు, కథల పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవాలన్నారు.

నేత్ర శస్త్రచికిత్సకు 45 మంది ఎంపిక



రోగుల కంటిని పరీక్షిస్తున్న వైద్యుడు రత్నంరాజు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని మెంటిపేట సత్యసాయి సుందరం మందిరంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి హాజరైన 120 మంది రోగులకు వైద్యుడు ఎస్. రత్నంరాజు కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే 45 మందిని నేత్ర శస్త్ర చికిత్సకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు కో–ఆర్డినేటర్ సీహెచ్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



ఎమ్మెల్యే శంబంగికి వినతిపత్రం అందిస్తున్న మాజీ సైనికులు

బొబ్బిలి: పట్టణంలో మాజీ సైనికుల కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించండి అని ఆ సంఘ అధ్యక్షుడు రెడ్డి దామోదరరావు కోరారు. ఇదే విషయమై స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడును ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు.

తల్లిదండ్రుల దీవెన బ్రహ్మదీవెన



బాడంగి: తల్లిదండ్రుల దీవెనలు పొందుతున్న విద్యార్థులు

రేగిడి: తల్లిదండ్రుల దీవెన బ్రహ్మ దీవెన లాంటిదని, ప్రతీ విద్యార్థి తల్లిదండ్రుల దీవెనలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ బి.బుచ్చిరాజు అన్నారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో దీవెనలు ఇచ్చే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్ కోసం తల్లిదండ్రులు అహర్నిశలు కష్టపడుతుంటారని, వారిని బాధ పెట్టకుండా బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థులు తల్లిదండ్రుల కాళ్లు కడిగి, ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు తల్లిదండ్రుల దీవెనలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ పరీక్షలు రాయనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల పాదాలు కడిగి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. పరీక్షలు బాగా రాయాలని, మంచి మార్కులు తెచ్చుకునేలా దీవించమని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.రాజశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటేద్దాం..రండి!

- ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- నేడు అన్ని మండల కేంద్రాల్లో పోలింగ్
- ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చర్యలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్



బొబ్బిలి రూరల్: పోలింగ్ సామగ్రిని కేంద్రాలకు తీసుకువెళ్తున్న సిబ్బంది



బొబ్బిలి రూరల్: ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో సామగ్రి సరిచూసుకుంటున్న సిబ్బంది

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. సోమవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో కేంద్రాలకు చేరుకునే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులతో సిబ్బంది కేంద్రాలకు చేరుకోగా, ఓటర్లు కూడా స్లిప్పులు పట్టుకుని, ఎప్పుడు ఓటేద్దామా అని ఉత్సాహంగా ఎదురు చూస్తుండడం విశేషం. – సాక్షి నెట్‌వర్క్



బొబ్బిలి: భద్రతా సిబ్బందికి సూచనలిస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్లు జ్ఞానప్రసాద్, సత్యనారాయణ



బొబ్బిలి: పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రంలో ఆర్‌డీఓ శేషశైలజ తనిఖీలు



తెర్లాం: ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి సూచనలిస్తున్న తహసీల్దారు రాజేశ్వరరావు



రేగిడి: గురుకుల పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, ఎస్‌ఐ శ్రీనివాసరావు



రాజాం: ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు



బొబ్బిలి రూరల్: పోలింగ్ సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్‌డీఓ శేషశైలజ



రాజాం: పోలింగ్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ విజయభాస్కర్, పోలీసులు



బాడంగి: పోలింగ్ కేంద్రం పరిశీలనలో తహసీల్దార్ బాలమురళీకృష్ణ, సీఐ తిరుమలరావు, ఎస్‌ఐ జయంతి



వంగర: జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో తహసీల్దార్ డి.ఐజాక్, అధికారులు



సంతకవిటి: జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల ప్రత్యేకాధికారి సుధాకర్, తహసీల్దార్ సులోచనరాణి

సీతంరాజు గెలుపు ఖాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

- ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు

రామభద్రపురం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు జోష్యం చెప్పారు. ఆదివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి, ఓటర్ల జాబితాలు, ఏజెంట్ ఫారాలను పార్టీ నాయకులకు అందజేశారు. బాధ్యతాయుతంగా పనిచేసే వారిని మాత్రమే ఎన్నికల ఏజెంట్లు నియమించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ మద్దతు అభ్యర్థి సీతంరాజును గెలిపించి, ఉత్తరాంధ్రుల విశాఖ రాజధాని ఆకాంక్ష చాటాలన్నారు. విశాఖలో పరిపాలనా రాజధాని ఏర్పాటుకు పట్టభద్రులంతా తమ ఓటు ద్వారా ఆయనను గెలిపించి, తమ మనోభావాలతో మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు, మండల బూత్ కమిటీ కన్వీనర్ పత్తిగుళ్ల ఏక్‌నాథ్, నాయకులు డర్రు పైడిరాజు, కిర్ల చంద్రశేఖర్, కనిమెరక అప్పారావు, చొక్కాపు శ్రీనివాసరావు, నాగిరెడ్డి కామేశ్వరరావు, చింతల ఉమామహేశ్వరరావు, కనిమెరక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు

రామభద్రపురం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు దిశ సీఐ శేషు, బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు తెలిపారు. ఆదివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐ సురేంద్ర నాయుడుకు సూచించారు.

రాజాం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లో సోమవారం జరిగే పోలింగ్‌కు సంబంధించి, పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని సీఐ సీహెచ్ ఉపేంద్ర తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన ఓటర్లకు ఇబ్బంది లేకుండా, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు.

ప్రజలకు మేలు చేయడమే పార్టీ అజెండా

- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే కంబాల జోగులు



రాజాం: పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



రామభద్రపురం: పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల నాయకులు

రాజాం: ప్రజల కష్టాలెరిగిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని, నిరంతరం ప్రజలకు మేలు చేయడమే పార్టీ అజెండా అని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 12 ఏళ్ల పూర్తయి, 13వ ఏటలోకి అడుగుపెడుతోందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఏ పార్టీకి సాధ్యం కాని లక్ష్యాలను పార్టీ సాధించిందన్నారు. అధికారంలోకి రాకముందు ప్రజల పక్షాన పోరాడిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల అభివృద్ధే అజెండాగా ముందుకు వెళుతోందన్నారు. పార్టీ బలోపేతానికి పాటుపడిన ప్రతీ నాయకుడు, కార్యకర్తను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి, పార్టీలో సముచిత స్థానం కల్పించారని తెలిపారు. ఎంతోమంది సాధారణ పార్టీ కార్యకర్తలకు సైతం పార్టీ ఉన్నత పదవులు కట్టబెడుతున్నారని ప్రశంసించారు. పార్టీని ఏకతాటిపై నడపడంతో పాటు అందరికీ సమాన అవకాశాలు ఇస్తున్న పార్టీలో మనమంతా కుటుంబ సభ్యులం కావడం అదృష్టమన్నారు. అంతకుముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ యువజన నేత కె.సందీప్, రాజాం పట్టణ, మండల కన్వీనర్లు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, పి.లక్ష్మణరావు, వి.జగన్మోహనరావు, రాజాం జెడ్పీటీసీ బి.నర్సింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చిన్నంనాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే..

రామభద్రపురం: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తొలుత పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు పార్టీ పయనంలోని ముఖ్య సంఘటనలు, సాధించిన లక్ష్యాలను నేతలు వివరించారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ వైఎస్సార్ సీపీ అన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎన్ రాయులు, వైస్ ఎంపీపీ బి.ప్రసాద్, పాల సొసైటీ అధ్యక్షుడు సీహెచ్ రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు



రామభద్రపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు



మెంటాడ: పిట్టాడలో కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకుంటున్న నాయకులు



బొబ్బిలి: జనం గుండెల నిండా వైఎస్సార్ సీపీ జెండా బ్యానర్ ప్రదర్శిస్తున్న నాయకులు

బొబ్బిలి: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఎన్నో సంస్కరణలు చేపట్టిందన్నారు. గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకువచ్చిందన్నారు. అన్ని రంగాల్లో అన్ని వర్గాల వారికి అన్ని విధాలా అధిక ప్రాధాన్యమిస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చేంత వరకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, తూముల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని హ్యాండ్ ఇన్ హ్యాండ్ అనాథ ఆశ్రమంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు రియాజ్ ఖాన్, అన్వర్ భాషా మాస్టర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు కేకుతో పాటు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చినంత వరకు పార్టీ ద్వారా ప్రజలకు కలిగిన మేలును వివరించారు. కార్యక్రమంలో భాగంగా జనం గుండెల నిండా వైఎస్సార్ సీపీ జెండా అనే బ్యానర్ ప్రదర్శించి, పార్టీ పట్ల తమకున్న అభిమానం చాటుకున్నారు.

నేటి నుంచి పాదాలమ్మ సంబరాలు



ముస్తాబైన పాదాలమ్మ ఆలయం



ప్రత్యేకాలంకరణలో పాదాలమ్మ

బొబ్బిలి రూరల్: మండలంలోని శివడవలస గ్రామంలో పాదాలమ్మ తల్లి సంబరాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొమ్మిదేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలను ఏటా ఎంతో ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇప్పటికే వేడుకల నిర్వహణకు సంబంధించి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ చర్యలు చేపట్టింది. సోమవారం తొలేళ్ల సంబరం, మంగళవారం సిరిమానోత్సవం, బుధవారం అనుపోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఘటాలకు ప్రత్యేక పూజలు..

సోమవారం నుంచి పాదాలమ్మ తల్లి సంబరాలు నేపథ్యంలో ఆదివారం అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఘటాల ఊరేగింపులో భక్తులు అమ్మవారికి విశేష పూజలు చేసి, భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.



సిరిమానును సిద్ధం చేస్తున్న కార్మికులు



పాదాలమ్మ ఘటాలకు పూజలు చేస్తున్న భక్తులు

నిత్యాన్నదానానికి దాతల సహకారం మరువలేనిది



పేదలకు అన్నదానం చేస్తున్న సిద్ధార్థ

రేగిడి: అన్నదానానికి దాతల సహాయ, సహకారాలు మరువలేనివని మండలంలోని వావిలవలసకు చెందిన సామాజిక కార్యకర్త పాలూరి సిద్ధార్థ అన్నారు. ఆయన తన స్వగ్రామంలోని దాదాపు 30 మంది నిరుపేదలకు దాదాపు 1225 రోజులుగా అన్నదానం చేస్తున్నారు. ఇటీవల టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఈ నిత్యాన్నదాన కార్యక్రమానికి ఉపయోగపడే వంట సామగ్రి, వస్త్రాలు అందజేశారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.